ప్రతి గింజనూ కొంటాం

చిన్నశంకరంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

రామాయంపేట రూరల్: కోనాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

చేగుంట: నార్సింగి మండలం శేరిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

నిజాంపేట: రాంపూర్‌లో కాటమయ్య రక్షక కిట్లను గౌడ సంఘం సభ్యులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 18: ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో సొసైటీ, సూరారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 473 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సన్నవడ్లు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో సురేశ్‌రెడ్డి, డీఆర్డీ అడిషనల్ పీడీ సరస్వతి, డీపీఎం మోహన్ తహశీల్దార్ మన్నన్ ఏవో లక్ష్మీనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగానరేందర్, మాజీ ఎంపీపీ అరుణ, సింగిల్‌విండో చైర్మన్‌లు, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మన్‌గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజిరెడ్డి, నీరజపవన్‌గౌడ్, నాగరాజు, సుధాకర్, దయానంద్‌యాదవ్, కిష్టయ్య, వైస్ చైర్మన్ నగేశ్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట రూరల్, అక్టోబర్ 18: పట్టణంతో పాటు మండలంలోని కోనాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రారంభించారు. రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ, కోనాపూర్ సొసైటీలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, రామాయంపేట, కోనాపూర్ సొసైటీ చైర్మన్లు బాదె చంద్రం, విజయలక్ష్మి, తహసీల్దార్ రజనికుమారి పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, అక్టోబర్18: నిజాంపేట, నస్కల్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రారంభించారు. అనంతరం రాంపూర్‌లో గౌడ సంఘం సభ్యులకు కాటమయ్య రక్షక కిట్లు అందజేశారు. ఎక్సైజ్ సీఐ రాణి, డిటీఎఫ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నరేందర్, ఎస్సై బాలయ్య, విజయ్ సిద్ధార్, రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాజ చంద్రం, మాజీ ఎంపీపీ సిద్దిరాములు, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్‌గౌడ్, అజయ్, నసీరొద్దీన్, సూర రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట,అక్టోబర్18: నార్సింగి మండలంలోని శేరిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీపీఎం మోహన్, తహసీల్దార్ కరీం, ఎంపీడీవో ఆనంద్, ఐకేపీ ఏపీఎం అశోక్, సీసీలు సుల్తానా, శంకర్, నాయకులు రాజేశ్, గోవర్ధన్, శ్రీధర్‌రెడ్డి, తాళ్ల కృష్ణగౌడ్ తదితరులున్నారు.

కొల్చారంలో

కొల్చారం, అక్టోబర్ 18: మండలంలోని కొంగోడ్, నైన్ జలాల్‌పూర్ గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో సీఈవో సాయిరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వైస్ చైర్మన్ గంప లక్ష్మయ్య, డైరెక్టర్లు శేషగిరి, పండరి, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయించండి సారు..

ఎమ్మెల్యేను వేడుకుంటున్న మహిళా రైతు

చిన్నశంకరంపేట, అక్టోబర్18: తనకు రుణమాఫీ చేయించాలని ఓ మహిళా రైతు ఎమ్మెల్యే రోహిత్‌కు మొరపెట్టుకున్నారు. సూరారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి ఎమ్మెల్యే వచ్చారు. అదే గ్రామానికి చెందిన మహిళా రైతు తలారి పద్మ ఎమ్మెల్యేతో తాను 2019లో చిన్నశంకరంపేట డీసీసీబీలో రూ.10వేలు పంట రుణం తీసుకున్నానని, ప్రభుత్వం విడుదల చేసిన మూడు జాబితాల్లో తన పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. రుణ మాఫీ వచ్చేలా చూడాలని వేడుకున్నది. ఆమె సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

కొల్చారం: సహకార సంఘం డైరెక్టర్లతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో సాయిరెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రారంభించారు. అనంతరం రాంపూర్‌లో గౌడ సంఘం సభ్యులకు కాటమయ్య రక్షక కిట్లు అందజేశారు. ఎక్సైజ్ సీఐ రాణి, డిటీఎఫ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నరేందర్, ఎస్సై బాలయ్య, విజయ్ సిద్ధార్, రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాజ చంద్రం, మాజీ ఎంపీపీ సిద్దిరాములు, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్‌గౌడ్, అజయ్, నసీరొద్దీన్, సూర రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట,అక్టోబర్18: నార్సింగి మండలంలోని శేరిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీపీఎం మోహన్, తహసీల్దార్ కరీం, ఎంపీడీవో ఆనంద్, ఐకేపీ ఏపీఎం అశోక్, సీసీలు సుల్తానా, శంకర్, నాయకులు రాజేశ్, గోవర్ధన్, శ్రీధర్‌రెడ్డి, తాళ్ల కృష్ణగౌడ్ తదితరులున్నారు.

కొల్చారంలో

కొల్చారం, అక్టోబర్ 18: మండలంలోని కొంగోడ్, నైన్ జలాల్‌పూర్ గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో సీఈవో సాయిరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వైస్ చైర్మన్ గంప లక్ష్మయ్య, డైరెక్టర్లు శేషగిరి, పండరి, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



చేగుంట: నర్సంపల్లికి చెందిన బాధిత కుటుంబాలకు చెక్కులు అందిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



చిన్నశంకరంపేట: సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు పుల్లారావు

కొల్చారం, అక్టోబర్ 18: మండలంలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన జే.వీరేశం అనారోగ్యంతో పంజా గుట్ట నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని సాయం కోరారు. ఎమ్మెల్యే హైదారాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో వీరేశం కుటుంబ సభ్యురాలికి రూ. 2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం అందజేశారు.

చేగుంటలో..

చేగుంట,అక్టోబర్ 18: నార్సింగి మండలంలోని పలువురు బాధిత కుటుంబాలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. నార్సింగి, నర్సంపల్లి, నర్సంపల్లి తండాలకు చెందిన రాజంపేట వరలక్ష్మి, రాజు, రషిదాబీ, లెనావత్ శంకర్, వీ.నాగులుకు రూ.2 లక్షల చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబు, సత్యం, గణేశ్ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట,అక్టోబర్18: మండలంలోని ధర్పల్లి గ్రామానికి చెందిన నరసింహరెడ్డి అనారోగ్యంతో దవాఖానలో చికిత్స చేయించుకున్నాడు. సీఎంఆర్ఎఫ్‌లో మంజూరైన రూ.40వేల చెక్కును కాంగ్రెస్ నాయకుడు పుల్లారావు అందించారు.

ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

బాలికల విభాగంలో విజేతలకు కప్ అందజేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

-జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 18: క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి కృషి చేయాలని డీఈవో రాధాకిషన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అండర్-17 విభాగంలో బాలుర, బాలికలకు జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు కొదువలేదన్నారు. క్రీడలతో పాటు చదువులో ప్రతిభ చూపాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర జట్టులో స్థానం సాధించేలా కృషి చేయాలన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా క్రీడలను నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఉపాధ్యాయులు మాధవరెడ్డి, వినోద్‌కుమార్, ప్రతాప్‌సింగ్, శ్రీధర్‌రెడ్డి, చంద్రమోహన్, అశోక్, దేవందర్‌రెడ్డి, రాజేందర్, రవి, మనోహర్, ప్రభాకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

అండర్-17 బాలుర విభాగం ప్రథమ బహుమతి శివ్వంపేట మండలం కైవసం చేసుకోగా.. ద్వితీయ బహుమతి మెదక్ మండలం, అండర్-17 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి నర్సాపూర్ మండలం, ద్వితీయ బహుమతి శివ్వంపేట మండలం క్రీడాకారులు కైవసం చేసుకున్నారు.

ఉపాధి కోర్సుల్లో శిక్షణ

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 18: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని వృత్తి శిక్షణ కేంద్రంలో యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ కోసం పదో బ్యాచ్ తరగతులు ప్రారంభం కాబోతున్నాయి. ఈనెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడాల అధికారి దామోదర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వివరాలకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో సంప్రదించాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మెదక్‌రూరల్, అక్టోబర్ 18: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మురళి కథనం మేరకు అవుసలపల్లికి చెందిన నాగారపు శివసాయి (23) గురువారం ఇంట్లో నుంచి బయటకెళ్లాడు. ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. రాత్రి 12 గంటల తర్వాత ఇంటిదగ్గరిలో ఉన్న గడ్డిలో పడి ఉన్నాడు. కుటుంబసభ్యులు పిలిచినా చలనం లేదు. దీంతో మెదక్ ప్రభుత్వ దవాఖానకు తరిలించారు. అప్పటికే శివసాయి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శివసాయి మృతి పై కుటుంబసభ్యు లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కానరాని సూచిక బోర్డులు

చాకరిమెట్ల ప్రధాన మూల మలుపు వద్ద సూచిక బోర్డు లేని దృశ్యం

గూడురు శివారులో మూలమలుపు వద్ద

రాజన్నవాగు వద్ద అలుముకున్న పిచ్చిమొక్కలు

- పట్టించుకోని అధికారులు

- రోడ్లపై గుంతలు పూడ్చాలి: స్థానికులు

శివ్వంపేట, అక్టోబర్ 18: మండలంలో నర్సాపూర్-తూప్రాన్ 161 జాతీయ రహదారి దాదాపు 20 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ రహదారిపై మూలమలుపులు, కొన్ని కల్వర్టులు కొన్నేళ్ల కిందటనే నిర్మించారు. కొన్ని కల్వర్టుల వద్ద, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు, రేడియం బోర్డులు లేవు. మరికొన్ని పిచ్చిమొక్కలు, పొదలు చాటున ఉన్నా, కనిపించడం లేదు. ఇది గమనించని ప్రయాణికులు వేగంగా వస్తూ ప్రమాదాలకు గురువుతున్నారు. ప్రమాదాల నివారణకు అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద, కల్వర్టుల వద్ద సూచికబోర్డులకు అల్లుకున్న పిచ్చిమొక్కలు తొలిగించాలని కోరుతున్నారు. ఉసిరికపల్లి లాంటి ఘటన మరెక్కడా జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలంటున్నారు. అక్కడక్కడ రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయని, వాటికీ మరమ్మతులు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చని స్థానికులు చెబుతున్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

రోబ్బుపై బైఠాయించిన విద్యార్థులు

రామాయంపేట రూరల్, అక్టోబర్18: పాఠశాలలు, కళాశాలల సమయంలో బస్సులు రావడం లేదని విద్యార్థులు ఆందోళన చేశారు. శుక్రవారం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో మండలంలోని అక్కన్నపేట బస్టాండ్ సమీపంలోని మెదక్- రామాయంపేట రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నశంకరంపేట వైపు నుంచి ఖాజాపూర్, సంకాపూర్, ఝూన్సీలింగాపూర్, అక్కన్నపేట మీదుగా వచ్చే బస్సు కొన్ని రోజులుగా సమయానికి రావడం లేదన్నారు. దీంతో చాలామంది విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేని దుస్థితి నెలకొంటుందన్నారు. ఈ విషయంలో ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. ఎస్సై బాలరాజు అక్కడకు చేరుకుని విద్యార్థులకు నచ్చచెప్పి, సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని చెప్పారు. దీంతో విద్యార్థులు రాస్తారోకో విరమించారు.

నేడు మెదక్ జిల్లాకు హైకోర్టు జడ్జి రాక

మెదక్ అర్బన్/అల్లాదుర్గం, అక్టోబర్ 18: నేడు హైకోర్టు జడ్జి విజయ్‌సేన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఏడుపాయల దుర్గాదేవి దర్శనం, అల్లాదుర్గం చేరుకుని కోర్టు కాంప్లెక్స్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అక్కడి నుంచి మెదక్ చేరుకుని మెదక్ బార్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం హైదరాబాద్‌కు వెళ్తారని తెలిపారు.

గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరియాలి

అంగన్‌వాడీ కేంద్రంలో హైమావతి

చేగుంట, అక్టోబర్ 18: గ్రామాల్లో పచ్చదనం, శుభ్రతతో ఉండాలని జిల్లా ఐసీడీఎస్ అధికారి, చేగుంట మండల ప్రత్యేక అధికారి జే.హైమావతి తెలిపారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేలా అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. శుక్రవారం మండలంలోని కర్నాల్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, గ్రామ పరిసరాలను తనిఖీ చేశారు. ఆమె వెంట ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీవో ప్రశాంత్, ఏపీవో శ్వేత, పంచాయతీ కార్యదర్శి పుష్పలత, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, సురేఖ, రాణి, శ్రవంతి, ఎల్లమ్మ, బాలలక్ష్మి, ఆశ కార్యకర్త కట్లే లావణ్య తదితరులున్నారు.

లడ్డూ ప్రసాదం దక్కించుకున్న బీఆర్ఎస్ నాయకుడు

కొల్చారం, అక్టోబర్ 18: కొల్చారంలోని శివాలయంలో దుర్గామాత లడ్డూను శుక్రవారం వేలం వేశారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ రూ.5వేలకు లడ్డూను దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు ప్రభాకర్, రాజిరెడ్డి, చెన్నయ్య, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను రూపుమాపాలి

చేగుంట, అక్టోబర్18: సమాజంలోని మూఢ నమ్మకాలను రూపుమాపేందుకు కృషి చేయాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేశ్ తెలిపారు. ఎస్సీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు, చేగుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేగుంటలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం మూఢ నమ్మకాలపై ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమతి, శ్రీవాణి, హెడ్ కానిస్టేబుల్ షరీఫ్, వైస్ ప్రిన్సిపాల్ మేరీ, పోలీసు సిబ్బంది, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల కరువు భత్యం విడుదల చేయాలి

మాట్లాడుతున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్

మెదక్,అక్టోబర్ 18(నమస్తే తెంగాణ): ఉద్యోగులకు రావాల్సిన కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్ కోరారు. శుక్రవారం టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. టీఎస్‌జీఎల్ కార్యాలయాన్ని సంగారెడ్డి నుంచి మెదక్‌కు తరలించాలనే తీర్మానాన్ని ఆమోదించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, జిల్లా సహ అధ్యక్షుడు ఇక్బాల్ పాష, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫణిరాజ్, ఫజలుద్దీన్, కోటి రఘునాథరావు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

M/S రాధా స్మెల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నెం. 327, 328, 329, 337, 338/A2 మరియు 345 చిన్నశంకరంపేట, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం అను కంపెనీ వారి MS బిల్లెట్స్/ ఇంగోట్స్ టీఎంటీబార్స్/ సెక్షన్స్ / ప్లాట్లు/ గొట్టాలు ఉత్పత్తి సామర్థ్యం పెంచుటకై పర్యావరణ అనుమతులను తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిశీలన ప్రాధికారణ సంస్థ (పర్యావరణ అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, భారత (ప్రభుత్వం) ఆర్డర్ నెంబర్ SIA/TG/IND1/436418/2023 తేది:08.10.2024 ద్వారా జారీ చేయబడింది. ఈ ఆర్డర్ కాపీని పర్యావరణ మంత్రిత్వశాఖ వారి వెబ్ సైట్ www.parivesh.nic.in ద్వారా గాని, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ సంస్థ కార్యాలయంలో గాని అందుబాటులో ఉంది.

ఇట్లు /- మేనేజ్‌మెంట్

కనబడుట లేదు

MD.షాబుద్దీన్ (సొహైల్)
సిద్దిపేట
మెరున్ కలర్ ప్యాంటు, చెక్స్ షర్టు ధరించి, చామనఛాయ కలర్, మతిస్థిమితం లేని వ్యక్తి తేది: 14-10-2024న ఉ॥ ఇర్కోడ్ దర్గా నుండి కనబడకుండా వెళ్లినాడు. కావున ఇట్టి వ్యక్తి ఎవరికైనా కనబడినచో దయచేసి క్రింది నెంబర్‌కు ఫోన్ చేయగలరని మనవి.
98485 50228 / 9963702290

కాంగ్రెస్ మాదిగల వ్యతిరేక ప్రభుత్వం

వెల్దుర్తి, అక్టోబర్ 18: కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు వ్యతిరేకమని, సీఎం రేవంత్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు యాదగిరి ఆరోపించారు. శుక్రవారం మాసాయిపేటలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఖరిని నిరసిస్తూ మాదిగల ఉద్యమాలకు కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈనెల 28న సిద్దిపేటలో సమావేశం నిర్వహిస్తున్నామని, మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

డబుల్‌బెడ్రూం ఇండ్ల పంపిణీలో అన్యాయం

రామాయంపేట, అక్టోబర్ 18: రామాయంపేటలో కేటాయించిన డబుల్‌బెడ్రూం ఇండ్ల పంపిణీలో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేశారని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పాతూరి రాజు మాదిగ ఆరోపించారు. శుక్రవారం రామాయంపేటకు వచ్చిన ఆయన ఆర్డీవో రమాదేవికి తహసీల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి, విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 54 ఇండ్లలో అర్హులైన ఎస్సీ, ఎస్టీలకే కేటాయించాలన్నారు. తమ వాటా తమకు దక్కకపోతే పట్టణంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

రామాయంపేట, అక్టోబర్ 18: జర్నస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు శంకర్‌దయాల్‌చారి అన్నారు. శుక్రవారం రామాయంపేటకు విచ్చేసిన జర్నలిస్టు నాయకులు ఇళ్ల స్థలాలులేని జర్నలిస్టులు వారి దరఖాస్తులను అందజేశారు. సమావేశంలో నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ, రామాయంపేట జేఏసీ చైర్మన్ మల్లేశం, రమేశ్‌గౌడ్, నగేశ్‌సాగర్, రాజకిషన్, యాదగిరి, నారాయణ, పెంటయ్య, సర్దార్, శివాజీ, రాజు, వెంకట్ ఉన్నారు.

21న డీ సెట్ ధ్రువ పత్రాల పరిశీలన

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 18: డైట్ సెట్‌కు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలన ఈనెల 21వ తేదీన ఉంటుందని ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ర్యాంక్ కార్డు, హాల్‌టికెట్, పదో తరగతి, ఇంటర్మీడియట్ మెమోలు, టీసీ, 4 నుంచి పదో తరగతి వరకు బోనాఫైడ్, ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రం, స్పెషల్ కేటగిరీ సర్టిఫికెట్లు (ఎన్‌సీసీ, స్పోర్ట్స్, దివ్యాంగులు, సైన్యంలో పని చేసిన వారి పిల్లలు) ఒరిజినల్ సర్టిఫికెట్లతో డైట్ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. 23 నుంచి 26వ తేదీ వరకు మీసేవ కేంద్రాల్లో వెబ్ ఆప్షన్స్‌లో కళాశాలలు ఎంపిక చేసుకోవాలన్నారు. 30న సీట్లు కేటాయిస్తారన్నారు. నవంబర్ 3వ తేదీలోగా అడ్మిషన్ లెటర్ పొంది 4న కేటాయించిన కళాశాలలో చేరాలన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 18: జిల్లాలోని మెదక్(బాలికల), పెద్ద శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంటర్ నోడల్ జిల్లా అధికారి మాధవి ప్రకటనలో తెలిపారు. మెదక్ ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు, ఉర్దూ మీడియం బోటనీలో ఒకటి, పెద్ద శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు పోస్టుకు అర్హత గల అభ్యర్థులు ఈనెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

శంకర్(ఫైల్)

వెల్దుర్తి, అక్టోబర్ 18: కుటుంబ కలహాలతో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్కపల్లి గ్రామంలో జరిగింది. వెల్దుర్తి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కానికె శంకర్(22) గురువారం రాత్రి ఇం